కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate

MG రోడ్ సికింద్రాబాద్
డోర్ నెం.95బి, పార్క్ లేన్ M G రోడ్, సికింద్రాబాద్, సికింద్రాబాద్-500003

చరాస్తుల వేలం అమ్మకం ప్రకటన

M/s రైట్ రాయల్ అపారెల్, సర్వే నెం.33, 1వ అంతస్తు, MMR గార్మెంట్స్‌కు లేన్‌కు దగ్గర, బోయిన్‌పల్లి, హైదరాబాద్-500011, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు దాని యజమాని **శ్రీ చల్ల విగ్నేశ్వర్ రెడ్డి**, దాని నమోదిత కార్యాలయం: 202 జ్యోతి అపోడ్ కపాడియా లేన్, సోమాజిగూడ, తెలంగాణ-500001 నుండి కెనరా బ్యాంక్, **MG రోడ్** సికింద్రాబాద్ బ్రాంచ్‌కు ఉన్న బకాయి **రూ. 95,25,470.73 (తొంబై ఐదు లక్షల ఇరవై ఐదు వేల నాలుగు వందల డెబ్బై రూపాయల డెబ్బై మూడు పైసలు మాత్రమే)** + 26.06.2024 నుండి వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలను రాబట్టుకొనుట కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టు పెట్టిన, **కెనరా బ్యాంక్ MG రోడ్ బ్రాంచ్** ద్వారా స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన చరాస్తులు **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన 19.08.2024న విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా తెలియజేయడమైనది

చరాస్తుల ఐటంల వివరాలు మరియు పూర్తి వివరణ

క్ర.సం.	చరాస్తులు (ఐటంల వివరణ)	రిజర్వు ధర	బయానా మొత్తం
1	మ్యానుఫ్యాక్చరింగ్ రెడీమేడ్ గార్మెంట్స్‌లో ఉపయోగించే ప్లాంట్, మెషినరీ & ఎక్విప్‌మెంట్ (అనెగ్జర్ ప్రకారం)	రూ.8,72,000/-	రూ. 87,200/-

అనెగ్జర్

క్ర.సం.	ఐటం వివరణ	పరిమాణం	మొత్తం (రూ.)
1	జాక్ మోడల్ JK-5558 WB సింగిల్ నీడిల్ లాక్‌స్టిచ్ ఎడ్జ్ ట్రిమ్ మెషీన్	1	19,000/-
2	కన్‌సాయి స్పెషల్ మోడల్ DFB-1412P ఫ్రంట్ PIACKET సీవింగ్ మెషీన్	1	84,000/-
3	హషీమా మోడల్ HP-450MS ఫ్యూసింగ్ మెషీన్	1	98,000/-
4	జాక్ మోడల్ JK-8910W-D3 సింగిల్ నీడిల్ Ubt సెట్ మెషీన్‌తో	20	2,84,000/-
5	జాక్ మోడల్ JK-F4 సింగిల్ నీడిల్ సీవింగ్ మెషీన్ సెట్	8	71,000/-
6	జాక్ మోడల్ LBH-1790 ఎలక్ట్రానిక్ బాటమ్ హోల్ మెషీన్	1	1,94,000/-
7	జాక్ మోడల్ LK-1903BSS టాక్‌స్టిచ్ బాటమ్ మెషీన్ పూర్తి సెట్	1	1,45,000/-
8	2128 ప్రెస్ మరియు p Litresతో సన్‌రైస్ బాయిలర్	2	50,000/-
9	సన్‌రైజ్ వాక్యుమ్ బరనింగ్ టేబుల్ సైజ్: 130*80cm	2	49,000/-
10	కట్టింగ్ టేబుల్స్	7	31,000/-
11	ఇతర ఐటంలు		1,14,000/-
	మొత్తం		**11,39,000/-**

వేలం తేది మరియు సమయం: 19 ఆగస్టు, 2024న ఉ.11.30 గం.నుండి మ.12.30 గం.వరకు

బయానాను 16.08.2024 న సా.5.00 గం.లోగా డిపాజిట్ చేయవలెను

రిజర్వు ధరలో 10% బయానా మొత్తాన్ని అధీకృత అధికారి, కెనరా బ్యాంక్ పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా డిపాజిట్ చేయాలి లేదా కెనరా బ్యాంక్, అకౌంట్ నెం. 209272434, IFSC కోడ్: CNRB0000616 అకౌంట్‌లో జమకు RTGS/NEFT/ ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా **16-08-2024న సా. 5.00 గం.లోగా** డిపాజిట్ చేయాలి.
* బ్యాంక్‌కు తెలిసిన తాకట్టు రుణభారాలు లేవు.
గమనిక: ఆస్తిని అధీకృత అధికారి ముందస్తు అపాయింట్‌మెంట్‌తో **16-08-2024న ఉ. 11.00 గం. మరియు మ. 3.00 గం.ల** మధ్య తనిఖీ చేసుకోవచ్చును.

ప్రత్యేక సూచన/హెచ్చరిక: బిడ్డర్ల స్వంత ఆసక్తి దృష్ట్యా ఆఖరి నిమిషాలు/క్షణాలలో బిడ్డింగ్ మానుకోవలెను. బిడ్డరు లేదా విక్రయదారు విషయంలో ఏదేని లోపాలు/ వైఫల్యాలకు (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం వగైరా) కెనరా బ్యాంకు గాని లేక సర్వీసు ప్రొవైడరు గాని బాధ్యులు కాజాలరు. అటువంటి సంకట పరిస్థితిని తప్పించుకొనుటకు, వేలములో విజయవంతంగా పాల్గొనుటకు వీలుకలిగే విధముగా కావలసిన బ్యాకప్, విద్యుత్ సరఫరా మరియు అటువంటి అనిచ్చిత స్థితిని వారు ఎదుర్కొనే విధంగా కావలసిన ఇతర అవసరమైన ఏర్పాట్లు/ప్రత్యామ్నాయాలు బిడ్డర్లు ఏర్పాటు చేసుకోవాలని కోరడమైనది.
తదుపరి వివరాలకు సంప్రదించండి: బీఫ్ మేనేజర్, కెనరా బ్యాంక్, MG రోడ్ సికింద్రాబాద్, 7249497274
తేది: 02-08-2024, ప్రదేశం: సికింద్రాబాద్ **సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్**

కళాశాలలో విద్యార్థి ఆత్మహత్య

అనుమతులు లేకుండానే తరగతుల నిర్వహణ

కొనసాగుతున్న భవన నిర్మాణ పనులు

దుండిగల్, ఆగస్టు 2: ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు లేకుండానే తరగతులు నిర్వహిస్తున్న ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి ఉరేసుకుని బలవన్మరణం చెందాడు. ఈ ఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. సంగారెడ్డి జిల్లాకు చెందిన పుట్టి వినోద, వెంకటేశ్ దంపతులు. వీరి కుమారుడైన నిఖిల్ (16)ను దుండిగల్ గ్రామ పరిధిలో నిర్మాణంలో ఉన్న ఓ బహుళ అంతస్తుల భవనంలో నిర్వహిస్తున్న 'ఎన్ఎస్ఆర్ ఇంపల్స్' రెసిడెన్షియల్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ (ఐఐటీఎఫ్‌టీబీ) గ్రూప్‌లో చేర్పించారు. గత నెల 4న కళాశాలలో 'ప్రెషర్స్ డే' వేడుకలు నిర్వహించాలని కళాశాల యాజమాన్యం నిర్ణయించింది. దీంతో తనకు కొత్త బట్టలు కావాలని నిఖిల్ తన తల్లిదండ్రులకు ఫోన్ చేశాడు. గురువారం ఉదయం తండ్రి వెంకటేశ్ కొత్త డ్రెస్, నోటు పుస్తకాలు తీసుకొచ్చి.. నిఖిల్‌కు కళాశాల వద్ద అందజేసి తిరిగి స్వగ్రామానికి వెళ్లిపోయాడు. అయితే, డ్రెస్ బాగాలేదని, వేరే ప్యాంటు తీసుకురావాలని నిఖిల్ మళ్లీ తన తండ్రికి ఫోన్‌చేసి చెప్పగా.. కొడుకును మందలించాడు. కొత్త డ్రెస్ నచ్చకపోతే పాత డ్రెస్ వేసుకోమని తండ్రి చెప్పాడు. నిఖిల్‌తో పాటు అదే రూమ్‌లో ఉంటున్న మిత్రులంతా రాత్రి 11 గంటల వరకు మాట్లాడి.. నిద్రకు ఉపక్రమించారు. అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో గదిలోని ఓ విద్యార్థి మూత్ర విసర్జన కోసం నిద్రలేవగా.. నిఖిల్ సీలింగ్ హుక్‌కు ఉరేసుకుని వేలాడుతూ కనిపించాడు. ఇదే విషయాన్ని కళాశాల నిర్వాహకులు తెలుపగా, వారు వెంటనే నిఖిల్‌ను చికిత్స నిమిత్తం సూరారంలోని మల్లారెడ్డి వైద్యశాలకు తరలించారు. పరీక్షించిన వైద్యులు నిఖిల్ అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. తల్లి వినోద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే, విద్యార్థి మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గుట్టుచప్పుడు కాకుండా రాత్రికి రాత్రే శవాన్ని తరలించడమే మిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. కేవలం కొత్త దుస్తుల కోసమే ఆత్మహత్య చేసుకున్నాడా..? లేదా కళాశాల యాజమాన్యం ఒత్తిడి ఏమైనా ఉందా..! అనే అనుమానాలు వినిపిస్తున్నాయి. ఈ ఘటనతో ఆ కళాశాలలో చదువుతున్న 400 మంది విద్యార్థులకు సెలవు ప్రకటించి ఇండ్లకు పంపించారు.

మృతుడు నిఖిల్ (ఫైల్)

అనుమతులు లేకుండానే తరగతుల నిర్వహణ..

దుండిగల్ విలేజ్‌లో ఇంటర్ మీడియట్ తరగతులు నిర్వహిస్తున్న 'ఎన్ఎస్ఆర్ ఇంపల్స్' కళాశాలకు ఇక్కడ ఎటువంటి అనుమతులు లేవని కళాశాల ప్రతినిధులు పేర్కొన్నారు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, ప్రగతినగర్‌లో ఉన్న కళాశాల అనుమతులపైనే ఇక్కడ తరగతులు నిర్వహించడంతో విద్యార్థులకు వసతిగృహం ఏర్పాటు చేశామన్నారు. ఇక్కడ సుమారు 400 మంది విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. ఇదిలా ఉండగా.. భవన నిర్మాణ అనుమతుల విషయంలోనూ అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సెల్లార్, ఎస్+8 అంతస్తుల్లో ఉన్న ఈ భవన నిర్మాణ పనులు ఇంకా కొనసాగుతునే ఉన్నాయి. ఓ పక్క విద్యార్థులకు తరగతులు జరుగుతున్నా, మరో పక్క నిర్మాణ పనులు కూడా కొనసాగడం పట్ల స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పైగా, కళాశాల భవనం ముందు మరో సెల్లార్ పనులు కొనసాగుతుండటం పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది.

ఫ్లై ఓవర్‌ను ఢీకొట్టిన కారు.. యువకుడి మృతి

కొండాపూర్, ఆగస్టు 2: అతివేగంతో కారును నడిపి ఫ్లైఓవర్‌ను ఢీకొట్టిన ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ వెంకన్న కథనం ప్రకారం.. యూసుఫ్‌గూడలోని రహ్మత్‌నగర్‌కు చెందిన చరణ్ (19) ఇక్ఫాయ్ యూనివర్సిటీలో బీబీఏ రెండో సంవత్సరం చదువుతున్నాడు. శుక్రవారం తెల్లవారు జామున చరణ్ కారులో ఇంటి నుంచి బయలుదేరాడు. ఫిలింనగర్ మీదుగా మెహిదీపట్నం వైపు వెళ్తున్నాడు. ఇదే క్రమంలో కారును అతివేగంతో నడుపుతూ, రాయదుర్గం మల్కం చెరువు వద్ద ఉన్న షేక్‌పేట్ ఫ్లైఓవర్‌ను బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో నుజ్జు నుజ్జయిన కారులో ఇరుక్కున్న చరణ్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న రాయదుర్గం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతుడి మామ మల్లేశ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

మేడ్చల్, ఆగస్టు 2 : రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి చెందిన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. సీఎంఆర్ కళాశాలలో ఇంజినీరింగ్ చదివే సాయికుమార్ శుక్రవారం తన ఇద్దరు మిత్రులతో కలిసి బైక్‌పై కళాశాలకు వెళ్తున్నాడు. దుండిగల్ నుంచి మేడ్చల్ వైపు వస్తుండగా సీఎంఆర్ కళాశాలకు సమీపంలో అండర్ బ్రిడ్జి వద్ద యూటర్న్ తీసుకుంటుండగా లారీ ఢీ కొట్టింది. ఈ ఘటనలో సాయికుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. గాయాలపాలైన వారిని నారాయణ మల్లారెడ్డి హాస్పిటల్‌కు తరలించారు. సాయికుమార్ మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కేసును ఛేదించిన పోలీసులను సన్మానిస్తున్న సీపీ సుధీర్‌బాబు

కారును అటకాయించి దారి దోపిడీ

నిందితులను అరెస్టు చేసిన పోలీసులు

వనస్థలిపురం, ఆగస్టు 2: రహదారిపై కారులో వెళ్తున్న ఓ వ్యక్తిని అటకాయించి, దారి దోపిడీ చేయడంతోపాటు, కారును కూడా లాక్కొని పారిపోయారు. ఈ ఘటన నగర శివారులో కలకలం రేపింది. పోలీసుల కథనం ప్రకారం.. నగరానికి చెందిన రాఘవేందర్‌రెడ్డి గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఇబ్రహీంపట్నం నుంచి నగరానికి తన కారులో వస్తున్నారు. అర్ధరాత్రి సమయంలో ఓ పల్సర్ బైక్‌పై ముగ్గురు వ్యక్తులు వచ్చి కారును అటకాయించారు. ఆ తర్వాత బాధితుడి ఫోన్ లాక్కొని అందులోని ఫోన్‌పే నుంచి డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేసుకున్నారు. ఆ తర్వాత ఒకరు బైక్‌పై వెళ్లిపోగా, మరో ఇద్దరు బాధితుడి కారులో పారిపోయారు. దీంతో బాధితుడు పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు, ఓ అంబులెన్స్ డ్రైవర్ కృష్ణ. బాధితుడు కలిసి నిందితుల కోసం గాలించారు. రాత్రి ఒంటి గంట సమయంలో కమ్మగూడ వద్ద నిందితులను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి బాధితుడి కారును స్వాధీనం చేసుకున్నారు. నిందితులు బీఎన్ రెడ్డినగర్‌లోని విద్యా హాస్టల్‌లో ఉండే పొన్నాడ క్రాంతి(28), చింతల కుంట బజాజ్ ఎలక్ట్రానిక్స్‌లో పనిచేసే రావుల రాహుల్‌గా పోలీసులు గుర్తించారు. మరో నిందితుడు బీఎన్ రెడ్డినగర్‌కు చెందిన రోహిత్ పరారీలో ఉన్నాడు. నేరం జరిగిన ఒక గంట వ్యవధిలోనే కేసును ఛేదించిన పోలీసులను, అంబులెన్స్ డ్రైవర్‌ను రాచకొండ సీపీ సుధీర్‌బాబు, ఎల్బీనగర్ డీసీపీ ప్రవీణ్‌కుమార్ అభినందించారు.

దాడులపై మహిళా కమిషన్ ఫైర్

సిటీబ్యూరో,ఆగస్టు 2 (నమస్తే తెలంగాణ): మహిళలపై జరుగుతున్న దాడులను తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద తీవ్రంగా ఖండించారు. వివిధ పత్రికల్లో వచ్చిన వరుస కథనాలపై స్పందిస్తూ సంబంధిత అధికారులను సత్వరమే సమగ్ర విచారణ చేసి నివేదికలు సమర్పించాల్సిందిగా ఆదేశించారు. అంతేకాక సంబంధిత అధికారులు ఈ నెల 3న కమిషన్ ఎదుట హాజరు కావాలని ఆదేశించారు.

ఆహార కలుషితాలను గుర్తించేందుకు

పతంజలి బయో సెన్సర్లు

జూబ్లీహిల్స్, ఆగస్టు 2: ఆధునిక ప్రపంచంలో ఆహార భద్రతకు పతంజలి కట్టుబడి ఉన్నదని, ఆహార కలుషితాలను గుర్తించేందుకు బయో సెన్సర్లు ప్రవేశపెట్టినట్లు వెల్లడించింది. పండ్లు, కూరగాయలు, ఇతర ఆహార ఉత్పత్తులలో పురుగు మందుల అవశేషాలు, మైక్రో టాక్సిన్స్, భారీ లోహాల గుర్తింపునకు వీటిని వినియోగించనున్నట్లు అంతర్జాతీయ జర్నల్ 'మైక్రో కెమికల్ జర్నల్'లో సంక్షిప్త సమీక్షలో వెల్లడించింది. ప్రపంచ అభివృద్ధికి సుస్థిర వ్యవసాయాన్ని అందించడమే లక్ష్యంగా పతంజలి శాస్త్రవేత్తలు అడుగులు వేస్తున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రజాభవన్ సమీపంలో పెట్రోల్ బంక్‌లో మంటలు

ఖైరతాబాద్, ఆగస్టు 2 : ప్రజాభవన్‌కు కూత వేటు దూరంలో ఉన్న ఓ పెట్రోల్ బంక్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఈ ఘటన పంజాగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. గ్రీన్ ల్యాండ్స్- బేగంపేట రోడ్డులో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌లో భూ అంతర్భాగంలో ఏర్పాటు చేసిన ట్యాంక్ మూతను తీస్తుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గమనించిన వాహనదారులు పరుగులు పెట్టారు. సిబ్బంది అప్రమత్తమై మంటలను ఆర్పివేశారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది.

ఆపరేషన్ ముస్కాన్‌లో 326 మందిని కాపాడిన రాచకొండ పోలీస్

సిటీబ్యూరో, ఆగస్టు 2 (నమస్తే తెలంగాణ): ఆపరేషన్ ముస్కాన్-10లో భాగంగా రాచకొండ పోలీసులు 326 మంది బాలలను రిస్క్యూ చేశారని పోలీసు కమిషనర్ సుధీర్‌బాబు తెలిపారు. జూలై నెలలో నిర్వహించిన ముస్కాన్‌లో భాగంగా తప్పిపోయిన పిల్లలు, బాలకార్మికులను గుర్తించి.. వారి తల్లిదండ్రులకు అప్పగించేందుకు ఏర్పాటు చేసిన 9 బృందాలు ఆయా ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసుకుంటూ రంగంలోకి దిగాయన్నారు. ఈ ఆపరేషన్‌లో 311 మంది బాలురు, 15 మంది బాలికలను కాపాడామన్నారు. ఇందులో 108 మంది తెలంగాణకు చెందిన వారు కాగా.. మిగతా వారంతా ఇతర రాష్ట్రాలకు చెందిన పిల్లలని, నిబంధనలకు విరుద్ధంగా పిల్లలతో పనిచేయించుకుంటున్న ఆయా యాజమాన్యాలపై 155 క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు సీపీ తెలిపారు.

లోన్స్ పేరుతో మోసాలు..

మాదాపూర్, ఆగస్టు 2: లోన్స్ ఇప్పిస్తామంటూ అమాయకులను మోసం చేసిన వారిని శుక్రవారం మాదాపూర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ కృష్ణ మోహన్ కథనం ప్రకారం... ఉత్తరప్రదేశ్‌కు చెందిన మహమ్మద్ సద్దాన్ అన్సారీకి వ్యాపారంలో నష్టాలు వచ్చాయి. దీంతో చెడు వ్యసనాలకు అలవాటు పడ్డాడు. సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో నూతనంగా వ్యాపారాలు ఏర్పాటు చేసుకునే వారిపై గురి పెట్టాడు. వ్యాపారానికి అవసరమైన లోన్స్ ఇస్తానంటూ నమ్మించాడు. ఇందుకు ఒక గ్యాంగ్‌ను ఏర్పాటు చేసుకున్నాడు. వారికి పథకం గురించి వివరించాడు. దీంతో మహమ్మద్ సద్దాన్ అన్సారీ గోవాలో ఓ ఖరీదైన భవనాన్ని అద్దెకు తీసుకొని దుర్గేశ్ శుక్లా, ప్రతిభ అగ్నిహోత్రి, ప్రశాంత్ సుధీర్, షాదీ అహ్మద్ సిద్దీఖీక్, నవనీత్ వర్మ, కిరణ్ కుమార్ శర్మ, సరా సహాయ్, జయంత చట్టర్జీ, అరవింద్, జుగాలి మసురేకర్, అమ్నా అన్సారీ, ప్రియాంక దీక్షిత్‌తో కలిసి కార్యాలయాన్ని ప్రారంభించాడు. రుణాలు ఇప్పిస్తామంటూ తెలిసిన వారితో ప్రచారం మొదలు పెట్టారు. మహమ్మద్ సద్దాన్ అన్సారీ వ్యాపారంలో రాణిస్తున్న వారిని లక్ష్యంగా చేసుకున్నాడు. ఈ క్రమంలోనే మాదాపూర్‌లోని కాకతీయహిల్స్‌లో నివాసం ఉంటున్న బాధితుడు కోడిలి శ్రీకాంత్ చౌదరీ ఈ గ్యాంగ్‌ను సంప్రదించాడు. తాను పెట్టే వ్యాపారానికి రూ. 150 కోట్లు కావాలని బాధితుడు కోరాడు. బాధితుడి వద్ద నుంచి రూ. 1.5 కోట్లను తీసుకున్నారు. ఆ తరువాత బాధితుడికి ఎటువంటి రుణం అందించకుండా కాలయాపన చేశాడు. చివరకు ఫోన్ ఎత్తకపోవడంతో మోసపోయానని గుర్తించిన బాధితుడు మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. ప్రధాన నిందితుడు మహమ్మద్ సద్దాన్ అన్సారీ, షాజీ అహ్మద్ సద్దిఖీలను పట్టుకున్నారు. మిగతా నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

గ్రేటర్ @ 30.7డిగ్రీలు

సిటీబ్యూరో, ఆగస్టు 2 (నమస్తే తెలంగాణ): ఆవర్తన ప్రభావంతో రాగల రెండు రోజులు గ్రేటర్‌లోని పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురిసే అవకాశాలున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉండగా నగరంలో ఉష్ణోగ్రతలు స్వల్పంగా పెరిగాయి. శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 30.7డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 24.5డిగ్రీలు, గాలిలో తేమ 64శాతంగా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PACKERS & MOVERS

★ Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-325893

PEST CONTROL

★ ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-325883

GOLD FINANCE

★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-325884

CHITS

★ కపిల్ చిట్స్ (Since 44 Years)లో 10, 25 లక్షలు, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. Vacant చిట్స్ కలవు. సంప్ర: 8464919899. NT-326042

TOURS & TRAVELS

★ మహదేవ టూర్స్: 20/07 - చార్‌ధామ్ 14 క్షేత్రాలు రూ. 30 వేలు; 02/09 - కార్తీకంలో కాశీ 14 క్షేత్రాలు స్లీపర్ బస్ యాత్ర రూ. 25 వేలు; 25/09 - రామేశ్వరం 22 క్షేత్రాలు రూ. 18,500/-. Ph: 9908844377. NT-332607

OLD AGE HOME

★ త్రినేత్ర హోంకేర్: వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను, వంట/ఇంటి పని 24 గంటలు చూసుకోవడానికి మీ ఇంటివద్దకే కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. Ph: 7396857799 / 7396753377. NT-325772

★ వృద్ధులు, Rtd. ఎంప్లాయీస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్. ఉప్పల్ మరియు ECIL-కీసర రోడ్, చీర్యాల 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-331709

PLOT FOR SALE

★ DTCP RERA Approved ఓపెన్ ప్లాట్స్ నియర్ యాదాద్రి, ఆలేరు, కొలనుపాక, జస్ట్ 6 లక్షలు మాత్రమే. రిసార్ట్స్ మెంబర్‌షిప్ ఫ్రీ. 6304274859. NT-339533

PLOT FOR SALE

★ 800 Sq.yards (East & West Facing) Sale in Sanctum at Chevella. (Owner) Facing 80 Ft. Road. Phone: 7893218886, 8125590714. NT-331655

★ షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఅవుట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రస్ట్‌తో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-333829

★ అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీనగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877. NT-325757

★ క్లియర్ టైటిల్ కలిగిన HMDA & DTCP & RERA అప్రూవ్డ్ కలిగిన ప్లాట్స్ & రిసార్ట్ ప్లాట్స్ కొనుగోలు కస్టమర్స్ గారికి ఇదే మా ఆహ్వానం. 7981217883. NT-339538

★ కొండమడుగు నాగినేనిపల్లి విలేజ్ ఎయిమ్స్ నుండి 5 మినిట్స్ జర్నీలో 100 ఫీట్ రోడ్‌కి ఫార్మ్‌ల్యాండ్ & కాటేజెస్ per మంత్ 8 వేలు రెంటల్ ఇన్‌కమ్. 121 Sq.yds., 242 Sq.yds. (మార్కెటింగ్ పర్సన్స్ కావలెను) సంప్రదించండి: 8106173322, 8367482483. NT-339539

★ శ్రీశైలం హైవే ఫార్మాసిటీకి అతి దగ్గర కడ్తాల్ దగ్గరలో DTCP అప్రూవ్డ్ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్లు కలవు. Ph: 9603849814, 6305680989. NT-326015

★ TCS ఆదిభట్ల, బొంగులూరు, కొంగర, తుక్కుగూడ ఏరియాలలో ప్లాట్లు, ల్యాండ్స్ కొనబడును, అమ్మబడును. TCS దగ్గరలో రెంటల్ హాస్టల్ బిల్డింగులు అమ్మబడును. డెవలప్‌మెంట్ సైట్లు కావలెను. SLN Realtors & డెవలపర్స్. Ph: 7569805677. NT-327662

★ Farm Plot at Kolanupaka Yadadri for 3,499/- per Sq.yrd. with Agarwood Plantation, High Return of 40 Lakhs on Plantation. Site visit: 9515109111. NT-332606

LAND FOR SALE

★ మన తెలంగాణలో రెండవ హైదరాబాద్‌గా డెవలప్ అవుతున్న వరంగల్ దగ్గరలో కేవలం 15 లక్షలకే 1/2 ఎకరం భూమి ఎర్రచందనం, శ్రీగంధం మొక్కలతో ఇవ్వబడును. Ph: 9177619716. NT-327680

★ Land for Sale: Acres 8-00 Gts., Near Ramky & Signature Villas, Near Tukkuguda. One Kilometre from Saraswathiguda & Facing to Saraswathiguda to Lemur Village Road. Ph: 9618537642. NT-325799

FLAT FOR SALE

★ 2BHK Flat 1184 Sq.Ft., W/F, 2nd Floor with Interior, Meerpet to Almasguda Main Road, Before Almasguda Kaman Main Road. Ph: 6304058779. NT-332562

HOUSES AND FLATS

★ Independent House for Sale at Banjara Hills, Gated Come. Flat for Sale and Rent at Banjara Hills. 9000755155. NT-326284

WANTED

★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899. NT-325779-All

★ డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లిట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075 కి కాల్ చేయండి. NT-075

CHANGE OF NAME

★ I, HASHMATH HALA BEGUM, R/o. 9-4-4/E/5, NSF Colony, Kala Bangla, Tolichowki, Hyderabad, TS. Changed My Name as HASHMATH HALA, W/o. Syed Sajeed Ali. NT-60

★ I, undersigned PYLA VENKATA SATYA YERRAYYA NAIDU (New Name), S/o. Chellayya Naidu, Residing at House No. 15-21-157, Plot No. B30, Shiva Arcade, Flat No. 202, Balaji Nagar, Kukatpally, Hyderabad-500 072, T.G. Changing My Name from PYLA VENKATA SATYA YARRAYYA NAIDU (Old Name) to PYLA VENKATA SATYA YERRAYYA NAIDU (New Name). Henceforth I am being called as PYLA VENKATA SATYA YERRAYYA NAIDU (New Name) for all purposes. NT-326211

★ I, BEERAMGUDAM CHANDRIKA, R/o Flat No. 203, Chejarla Classic, Chakradhari Nagar, Near Siddhis School, Allwyn Colony, Phase-2, Kukatpally, Medchal-Malkajgiri, Telangana-500 072. Changed My Name as SANGA CHANDRIKA, W/o. Sanga Akshay Kumar. NT-332563

LOST

★ I, NANDINI AVINASH, W/o. KA Avinash, R/o. Kailash - 905 Saket Sriyam, ECIL Post, Kapra, Hyderabad-500 062. Lost My Original Passport No. G7406723